1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 23 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 24 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 23 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 24 January 2026 PAGES : 8 PRICE : 3/-

## బతికి ఉండుంటే విశ్వకవికీ ఇదే పరిస్థితి ఎదురయ్యేది



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 23)
విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ బతికి ఉంటే ఆయన్నీ కేంద్ర ఎన్నికల సంఘం-ప్రశ్నలతో ఇబ్బందిపెట్టి ఉండేదేమోనని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎద్దేవా చేశారు. '49వ అంతర్జాతీయ కోల్‌కతా పుస్తక ప్రదర్శన'ను ఆమె ప్రారంభించారు. ఈసీ చేపట్టిన 'ప్రత్యేక ముమ్మర సవరణ' (ఎస్ఐఆర్)లో ఒత్తిడి కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు కనీసం 110 మంది మరణించారని చెప్పారు. "ఏళ్లతరబడి బెంగాల్‌లో ఉన్న ఇంటిపేర్లలోనూ ఈసీ కొన్ని తేడాలు చూస్తోంది. నన్ను మమతా బెనర్జీ అని, మమతా బంధోపాధ్యాయ్ అని కూడా అంటారు. అలాగే ఛటర్జీ, ఛటోపాధ్యాయ అనేవి ఒకే ఇంటిపేర్లు. ఠాకుర్ పేరును బ్రిటిషర్లు ఠాగూర్ అనేవారు. రవీంద్రనాథ్ ఠాగూర్ బతికి ఉండిఉంటే ఆయనకీ ఈసీ నుంచి ఇదే పరిస్థితి ఎదురయ్యేదేమో! పిల్లల మధ్య వయసు పరంగా వ్యవధి ఎందుకు -మిగతా 2లో

## ఇరాన్ దిశగా అమెరికా సైన్యం: మరోసారి ట్రంప్ హెచ్చరికలు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 23)
ఆందోళనకారులను అణచివేస్తోన్న ఇరాన్‌పై సైనిక చర్య కు సిద్ధమైన అమెరికా.. చివరి నిమిషంలో తన నిర్ణయాన్ని రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ దేశంలో ఉద్రిక్తతలు చల్లారకపోవడంతో ఇరాన్ పాలకులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. ఇప్పటికే ఇరాన్ చుట్టూ భారీ నౌకాదళాన్ని మోహరించామని.. అమెరికాలోని అతిపెద్ద సైన్యం ఆ దేశం వైపు కదులుతోందని పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఆ దేశానికి ఎలాంటి నష్టం జరగకూడదని తాను భావిస్తున్నప్పటికీ ఇంకా ఉద్రిక్తతలు సద్దుమణగట్లేవన్నారు. అక్కడి పరిస్థితులను తాము నిశితంగా పరిశీలిస్తున్నామని, ఇక ముందు ఏం జరుగుతుందో వేచి చూద్దామన్నారు. అధ్యక్ష భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో -మిగతా 2లో

## MSMEలకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి

### సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 23)
రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎసంఈలు (MSME), వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. "ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి



ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి" అని చంద్రబాబు సూచించారు.

# గుజరాత్ సీన్.. కేరళలో రిపీట్

### ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 23)
కేరళలో మార్పు అనివార్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందని.. ఇదే సీన్ కేరళలో కూడా రిపీట్ అవుతుందన్నారు. ఇటీవల నగరంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఈ సందర్భంగా అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్‌ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామన్నారు. 'రాబోయే ఎన్నికలు రాష్ట్ర పరిస్థితులను మార్చేస్తాయి. ఇప్పటివరకు మీరు రెండువైపులా (ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్‌లను ఉద్దేశిస్తూ) మాత్రమే చూశారు. అవి రాష్ట్రాన్ని నాశనం చేశాయి. మూడోవైపు ఉంది. అది అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తుంది. అదే భాజపా. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లకి వేర్వేరు జెండాలు ఉన్నప్పటికీ.. వాటి అజెండా ఒక్కటే. అదే అవినీతి, జవాబుదారీతనం లేకపోవడం. ఇప్పుడు ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం అవసరం, ఆ పని మేం చేస్తాం' అని మోదీ అన్నారు. కేరళ ప్రజలు భాజపాపై నమ్మకం ఉంచి.. తమతో చేతులు కలపాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శబరిమల ఆలయంలో బంగారు చోరీ గురించి ఆయన ప్రస్తావించారు. దీనిపై విచారణ జరిగేలా చూడటం 'మోదీ గ్యారెంటీ' అని పేర్కొన్నారు.

## పోలవరం పనులు భేష్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 23)
'పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మా ఐదో పర్యటనకు, ఈ ఆరో పర్యటనకు మధ్య ఎంతో పురోగతి కనిపిస్తోంది. గడిచిన మూడు నెలల్లో ప్రాజెక్టు పనుల్లో మంచి ప్రగతి ఉంది. 2026 జూన్ వరకు డయాఫ్రం వాల్ పూర్తి చేయలేమని అప్పట్లో బావర్ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. ఇప్పుడు ఫిబ్రవరి నాటికే డయాఫ్రం వాల్ పూర్తి కాబోతోంది' అని ఈ ప్రాజెక్టుకు సంబంధించిన విదేశీ నిపుణులు హించ్‌బెర్గర్, డేవిడ్ బి పాల్, ఫ్రాంకో డి సిస్కోలు ప్రశంసించారు. పోలవరంలో మూడు రోజుల సమీక్షల అనంతరం రాజమహేంద్ర వరంలో ప్రాజెక్టు అథారిటీ కార్యాలయంలో వారు అధికారులతో సమావేశం నిర్వహించారు. మూడు రోజుల సమావేశం వివరాలను మరోసారి పునఃశ్చరణ చేసి మౌఖికంగా వారి అభిప్రాయాలను తెలియజేశారు.ప్రధాన డ్యాంలో వాడుతున్న ఇసుక, రాయి, క్లే తదితర మెటీరియల్ నాణ్యత బాగుందని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టులో ప్రస్తుతం గ్యాప్ 1 ప్రధాన డ్యాం నిర్మాణానికి అవసరమైన ఆకృతులకు ఆమోదం ఉంది. గ్యాప్ 2 ప్రధాన డ్యాంకు సంబంధించి ఇసుక రీచ్‌లో 23 అడుగుల వరకు ఆకృతులకు ఇప్పటికే ఆమోదం ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పనులు పూర్తయ్యేసరికి జూన్ వరకు సమయం పడుతుంది. గ్యాప్ 2 ప్రధాన డ్యాం బంకమన్న రీచ్‌లో ఆకృతులకు సంబంధించిన అంశాలపై గడిచిన మూడు రోజులు చర్చలు జరిపారు. ఈ ఆకృతులకు సంబంధించి సూత్రప్రాయంగా మౌఖికంగా విదేశీ నిపుణులు ఆమోదం తెలిపారు. -మిగతా 2లో

## అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారు

### వెంకయ్యనాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 23)
రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం రామోజీరావు చేసిన కృషిని కొనియాడారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు.

**పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవు: కామినేని :** పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

## అమరావతి రైతులకు గుడ్ న్యూస్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 23)
రాజధాని అమరావతి ప్రాంత రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. అమరావతి ప్రాంత రైతులకు ఈరోజు ప్లాట్ల కేటాయింపు జరగనుంది. గతంలో మాదిరిగానే ఈ-లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయించబోతున్నారు. దీనికి



సంబంధించి సీఆర్డీఏ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈరోజు మొత్తం 14 గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు 135 ప్లాట్లు కేటాయించనున్నారు. ఈ-లాటరీని ఈ రోజు ఉదయం 11 గంటలకు -మిగతా 2లో

## దృష్టి మరల్చడానికే జగన్ సమావేశం

### తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 23)
మద్యం కుంభకోణంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డిలను ఈడీ విచారిస్తున్న నేపథ్యంలో... దాన్నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే వైకాపా అధినేత జగన్ ప్రెస్‌మీట్ పెట్టి అబద్ధాలు వల్లేశారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు



పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. వైకాపా ప్రభుత్వంలో 5 లక్షలకు పైగా అసైన్డ్ భూములు కబ్జా అయ్యాయని ఆరోపించారు. సర్వే రాళ్లు, పాస్‌పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ.700 కోట్ల -మిగతా 2లో

## అంతరిక్షం నుంచి భూమిని చూస్తుంటే.. దేశాల మధ్య సరిహద్దులెందుకు అనిపిస్తుంది

మనుషులు చాలా విషయాల్లో తొందరపడుతున్నారన్న భావన కలుగుతుంది



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 23)
భవిష్యత్ ప్రణాళికలపై ప్రస్తుతానికి స్పష్టత లేదు - విశ్రాంతి తీసుకోవడానికి ఇష్టపడనుఅంతరిక్షం నుంచి భూమిని చూస్తుంటే.. దేశాల మధ్య సరిహద్దులు ఎందుకు, యుద్ధాలు ఎందుకు అని మనసులో అనిపిస్తుంటుందని భారత సంతతి అమెరికన్ వ్యోమ గామి సునీతా విలియమ్స్ అన్నారు. మనుషులు చాలా విషయాల్లో తొందరపడుతున్నారనే భావన కలుగుతుందని చెప్పారు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' వ్యోమ గామిగా పదవీ విరమణ చేయడం తనకు బాధగా ఉందని పేర్కొ న్నారు. అంతరిక్షం నుంచి అందమైన భూమిని చూసే అరుదైన అవకాశం ఇకపై తనకు దొరకదన్నారు. కేరళలోని కోళికోడ్‌లో గురువారం ప్రారంభమైన కేరళ సాహిత్య ఉత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన సునీతా విలియమ్స్.. ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడారు.


షణ్ముఖ
# వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)**

బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజులు పని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 27న ఉద్యోగ సంఘాలు తలపెట్టిన సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, సహకార కేంద్ర బ్యాంక్, ఏపీజీబీలలో ఉద్యోగులకు సమ్మె మద్దతుగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి ఐదు రోజుల పని అమలు చేయాలనేది న్యాయమైన కోర్కె అన్నారు. రిజర్వ్ బ్యాంకు, ఎల్ఐసి, జిఐసి, ఇతర ఫైనాన్స్ సంస్థలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వారానికి ఐదు రోజుల పని ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులకు ఇప్పటివరకు అమలు చేయకపోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. బ్యాంకింగ్ వ్యాపారం ఆన్‌లైన్ కు మారి పరివర్తన చెందే క్రమంలో వ్యాపారం చేసే గంటలు పెరిగి సిబ్బంది పై పని భారం పెరుగుతుందన్నారు. సిబ్బందిని తగ్గించి పని కాంట్రాక్టీకరణ జరగడంతో ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరుగుతోందన్నారు. అయినప్పటికీ పని, జీతం మధ్య ఉండాల్సిన సమతుల్యత బ్యాంకు ఉద్యోగులకు నిరాకరించబడుతోందని దీనివల్ల బ్యాంకు ఉద్యోగుల భౌతిక, మానసిక, ఆరోగ్యాల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. 27న సమ్మెకు సంపూర్ణ భద్రత ప్రకటిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు సిబ్బందిని కలిసి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పొదిలి మండల సమన్వయ కమిటీ కన్వీనర్ బి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు పి బాల నర్సయ్య, ఎన్ వెంకటేశ్వరరెడ్డి పలు బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత గీతంను ఆవిష్కరణ





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 23)**

37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మన కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు డి హిమ వంశీచే రహదారి భద్రత గీతంను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమ వంశీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత కు గురికావడం జరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రత గీతం ను రచించి సంగీతాన్ని స్వరపరిచి పాట రూపంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి గీతాలాపన చేయడం ఎంతో హర్షణీయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వారు నిత్యం రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహించుట జరుగుచున్నది. అయినప్పటికీ ప్రజలకు ఇంకా రహదారి భద్రత పట్ల అవగాహన కలిగించడానికి రోడ్డు ప్రమాదాలు కొంతమేరకైన తగ్గించడానికి తనవంతు ప్రయత్నంగా రహదారి భద్రతపై స్వయంగా గీతాన్ని రచించి సంగీతాన్ని స్వరపరిచి పాట రూపంలో ప్రజలకు అత్యంత చేరువవటానికి ఒక చిన్న ప్రయత్నంలో భాగంగా ఈ రహదారి భద్రత గీతాన్ని ఆవిష్కరించడం జరిగినది తెలియచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె అనూష, మోటర్ వాహనాలను తనిఖి అధికారి జె అనిల్ కుమార్, కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా, రవాణా శాఖ, ఆర్టీసీ, నేషనల్ హైవే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## అమరావతి రైతులకు గుడ్ న్యూస్

రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించనున్నారు. అలాగే, ఉండవల్లిలో మెట్ట భూములు ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్లు ఇవ్వనున్నారు. అక్కడి 201 మంది రైతులకు మొత్తం 390 ప్లాట్లు కేటాయించనున్నారు. ఉండవల్లి రైతుల కోసం మధ్యాహ్నం 3 గంటలకు ఈ-లాటరీ నిర్వహిస్తారు. మరోవైపు, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూనే, మరోవైపు భవిష్యత్ అవసరాలు, విస్తరణ కోసం భూ సేకరణ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు ప్లాట్ల కేటాయింపు జరగడం అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

## దృష్టి మరల్చడానికే జగన్ సమావేశం

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది నిజం కాదా అని జగన్‌ను ప్రశ్నించారు. మీ హయాంలో భూముల రీ సర్వేలో అవకతవకలు జరగకపోతే.. ప్రస్తుతం 70 శాతానికి పైగా ఫిర్యాదులు వాటిపైనే ఎందుకు వస్తున్నాయని గురువారం ఓ ప్రకటనలో నిలదీశారు. వైకాపా ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలపై పలు ప్రశ్నలు సంధించారు. "మీ భూ కబ్జాల్ని కప్పిపెట్టుకోవడానికి మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలోని దస్త్రాల్ని తగలబెట్టించారు. ల్యాండ్? టైట్లింగ్ చట్టం తెచ్చి కబ్జాలకు భారీ కుట్ర చేశారు. సొంత చిన్నాన్నను చంపిన వారిని కాపాడుతున్నారు" అని పల్లా ఆరోపించారు. పల్నాడు ప్రాంతాన్ని అరాచకాలకు అడ్డాగా మార్చిన పిన్నెల్లి సోదరులు 12 మందిని పొట్టన పెట్టుకున్నారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. దావోస్?కు వెళ్లి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పెద్దఎత్తున పెట్టుబడులు సాధించడాన్ని చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

## పోలవరం పనులు భేష్

2027 జూన్‌కు సాధ్యమే

'పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని మా ఐదో పర్యటన సమయంలో ఉన్న లక్ష్యం. తాజాగా ఈ లక్ష్యాన్ని 2027 జూన్‌కు మార్చారు. అప్పటిలోగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసే సామర్థ్యం మీకు ఉంది. ఆ సామర్థ్యం కనబరుస్తున్నారు' అని విదేశీ నిపుణులు పేర్కొన్నారు.

## బతికి ఉండుంటే విశ్వకవికీ ఇదే పరిస్థితి ఎదురయ్యేది

ఉందో వివరించాలని కూడా ఈసీ అధికారులు ఓటర్లను అడుగుతున్నారు. వయోవృద్ధులనూ పుట్టినతేదీ రుజువులు తీసుకురమ్మంటున్నారు. మునుపటి తరాల్లో చాలామందికి సరైన పుట్టినతేదీలే ఉండవు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ కూడా తన అసలైన పుట్టినతేదీ డిసెంబరు 25 కాదని నాతో చెప్పారు. మరి ఇలాంటి కారణాలతో వేధించడం ఎందుకు" అని మమత ప్రశ్నించారు. ఎస్ఐఆర్ కారణంగా ప్రజలు ఎదుర్కొన్న వేదనపై 26 కవితలతో కూడిన ఒక పుస్తకాన్ని ప్రచురించి, ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఆరుసార్లు ఎంపీగా చేయడం వల్ల తనకు నెలనెలా వచ్చే రూ.1.50 లక్షల పింఛన్ నుంచి గానీ, సీఎంగా అందే వేతనం నుంచి గానీ ఒక్కపైసా కూడా తీసుకోనని, తన పుస్తకాలపై వచ్చే రాయల్టీ సొమ్ముతో ఖర్చులు నెట్టుకుంటూ వస్తానని చెప్పారు.

## ఇరాన్ దిశగా అమెరికా సైన్యం మరోసారి ట్రంప్ హెచ్చరికలు

ట్రంప్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్?లోని వందల మంది నిరసనకారులకు విధించిన ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి వల్ల అక్కడి అధికారులు రద్దు చేసిన విషయాన్ని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ విషయంలో తాను కల్పించుకోకపోయి ఉంటే ఇరాన్‌లో 800 మందికి పైగా నిరసనకారులు తమ ప్రాణాలు కోల్పోయేవారని.. వారి ఉరిశిక్షలను తాను ఆపానని తెలిపారు. వారిని ఉరితీస్తే ఇరాన్‌పై తీవ్ర చర్యలు తీసుకుంటానని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందన్నారు.

కాగా, రాబోయే రోజుల్లో అమెరికాకు చెందిన అతిపెద్ద విమాన వాహక నౌక, ఇతర సైనిక దళాలు పశ్చిమాసియాకు చేరుకోనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇరాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో గత వారం ఆసియా-పసిఫిక్ ప్రాంతం నుంచి విమాన వాహక నౌక 'యూఎసస్ అబ్రహం లింకన్' సహా పలు యుద్ధనౌకలు ముందుకు కదిలినట్లు పేర్కొన్నాయి. వీటితోపాటు అదనపు వైమానిక రక్షణ వ్యవస్థలను కూడా పశ్చిమాసియాకు పంపడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వైట్‌హౌస్ అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 23)**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం చీమకుర్తి ఆర్టీసీ డిపో వెనుక గల ఎస్ కే ఆర్ మానసిక బదిరుల పాఠశాలలోనీ విద్యార్థుల నడుమ కేక్ కటింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. తదుపరి చీమకుర్తి అన్న క్యాంటీన్ నందు పేదలకు ఉచిత భోజన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షం వారు ఓడిపోయారని ఎంత హేళన చేసిన ఏమాత్రం ఆత్మస్థైర్యం కోల్పోతుండా యువ గళం పాదయాత్ర చేసి , జనంలో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని మరలా అదే స్ఫూర్తితో అదే నియోజకవర్గంలో గెలిచి పాదయాత్ర సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గొప్ప సమస్యను తన దైన రీతిలో పరిష్కరిస్తూ రాజకీయంలో సరికొత్త వరవడి చూపుతూ , ఎన్నో కంపెనీలను రాష్ట్రానికి తీసుకొని వస్తూ , తనదైన రీతిలో పార్టీని బలం చేస్తూ, కార్యకర్తలలే పార్టీకి వెన్నెముక గా భావిస్తూ అంచలంచలుగా ఎదుగుతున్న నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ల గంగాధర్, రావిపాటి రాంబాబు,రామినేని యోగయ్య, రావిపాటి శ్రీను,గొల్లపూడి కోటేశ్వరావు, షేక్ జానీ, ములే పాపిరెడ్డి , అవనిగడ్డ శేషారావు,దాసరి సురేష్ , మద్ది వెంకట్రావు,ధనేకుల నాగయ్య, చలువాది జగదీష్, కోడూరి శ్రీను , కంకణంపాటి బుజ్జి , యడ్లపల్లి సురేష్,మలినేని అశోక్ , నర్రా నాగరాజు,గుడిపూడి అనిల్, గంగుల శివ పార్వతి, కర్ణ ప్రసాద్, మోమిన్, రఫి, బాజీవలి ,జాకీర్ , దుద్దు రంగనాయకులు,రావిపాటి మోహన్, మందాటి చిరంజీవి , కాట్రగడ్డ కొండలు, పరాల బాల, రామడుగు ప్రసాద్, మద్దులూరి సుబ్రహ్మణ్యం, ఏహోషువా, యోహాను, పాగాల శ్రీను, మాఘం శ్రీను, నలబోతు శ్రీను, బాలు, అహరోన్, గోరంట్ల బ్రహ్మయ్య,బాశమ్ చౌదరి, జాగర్లమూడి సుబ్బు, ఏల్చూరి వేణు , పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జి లు, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు , అభిమానులు అందరూ పాల్గొన్నారు.








## జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 23)**





మండలంలోని జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కస్సెట్టి జగన్ బాబు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు జగన్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఒడిస్సాలోని కటక్‌లో 1897 జనవరి 23న జన్మించారన్నారు. తండ్రి శాసన మండలి కౌన్సిల్సభ్యుడుగా, గొప్ప లాయరుగా పేరుపొందిన జానకి నాథ్ బోస్, ప్రభావతి బోస్ పుణ్య దంపతులకు సుభాష్ చంద్రబోస్ జన్మించాడన్నారు. ఈయన విద్యాభ్యాసం కటక్, కోల్‌కత్తాలో చదవడం జరిగిందన్నారు. ఆయన 1920లో భారతీయ సివిల్ సర్వీస్‌లో నాలుగో ర్యాంకు సాధించి ఉద్యోగం పొందాడన్నారు. 1921లో భారతీయ సివిల్ సర్వీస్‌కు రాజీనామా చేసి స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొనడం ప్రారంభించారన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం సమయంలో గాంధీజీ బోస్‌ను కలకత్తాకు పంపించారు. అక్కడ చిత్తరంజన్ దాస్‌తో కలిసి బెంగాల్లో ఉద్యమాన్ని నిర్వహించారు. ఐరోపాలో ఉన్న సమయంలో బోస్ ఆలోచనల్లో కొత్త భావాలు చోటు చేసుకున్నాయి. స్వతంత్ర దేశం ఏర్పడడానికి మన భారతదేశానికి ఇతర దేశాల సహకారం, దౌత్య సమర్ధన, ప్రత్యేక సైన్యం ఉండాలని గ్రహించారు. 1937 డిసెంబర్ 26న తన కార్యదర్శి ఎమిలిషంకెలా ను వివాహం చేసుకున్నాడు. 1938లో గాంధీ అభివృద్ధికి వ్యతిరేకంగా భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత అక్కడ ఇమడలేక ఆయన దాని నుంచి బయటికి వచ్చి "అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్" పార్టీని స్థాపించారన్నారు. సుభాష్ చంద్రబోస్ మొదట ఆఫ్ఘనిస్తాన్, అక్కడి నుండి రష్యా, అక్కడి నుంచి ఇటలీ మీదుగా జర్మనీ చేరుకొని జర్మనీ వాళ్ళ సహకారంతో ఆజాద్ హింద్రేడియో మొదలు పెట్టి, ప్రసారాలు మొదలుపెట్టాడు. 1943లో జపాన్వారిసహకారంతోసింగపూర్లో భారత జాతీయ సైన్యాన్ని తయారుచేశారు. 1944లోబర్మాలో జాతీయ సైన్యం పాల్గొన్న ర్యాలీలో ఆయన వ్యాఖ్యలు ఉత్తేజ పూరితమైనవి. వీటిలో చాలా ప్రసిద్ధిగాంచింది. మీ రక్తాన్ని దారపోయండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అని అధికారికంగా ప్రకటించిన దాని ఆధారంగా ఆగస్టు 18 1945న బోస్ తైవాన్ మీదుగా టోక్యోకు ప్రయాణిస్తున్న సమయంలో విమానప్రమాదంలో మరణిచాడని తెలియజేశారు. కానీ ఆయన శవం దొరకలేదు. ఆయన మరణం ఇప్పటికి మిస్టరీగానే మిగిలింది అని విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాంటి వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మనకు వీలైనంతగా దేశసేవలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని వి అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
24.01.26 శనివారం


# రక్తదానం చేసిన షణ్ముఖ వెలుగు దిన పత్రిక ఎడిటర్ రాధాకృష్ణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)
టిడిపి యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మార్కాపురంలోని బి కే కన్వెన్షన్ హాల్ నందు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓ రాధాకృష్ణ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రంధాలయ చైర్‌పర్సన్‌గా సుచిత్ర వీరయ్య చౌదరి ప్రమాణస్వీకారం

## సుచిత్రచే ప్రమాణస్వీకారం చేయించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

## పలువురు అభినందనలు

## సుచిత్రను అభినందిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 23)
ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి శుక్రవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఒంగోలులోని తాతా లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ గా ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరిచే రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీలో వీరయ్య చౌదరి చేసిన సేవలను గుర్తించి సుచిత్ర వీరయ్య చౌదరికి ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ సుచిత్ర వీరయ్య చౌదరికి తగిన గౌరవం ఇచ్చారన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వీరయ్య చౌదరి కుటుంబానికి, (తరువాయి 4లో...)




# సమాచార హక్కు చట్టంతో వెలుగులోకి పోలీస్ శాఖ అవినీతి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 23)
ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 2020 సంవత్సరంలో కోవిడ్ 19 అత్యవసర పరిస్థితులలో అప్పటి జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిసిగ్నేటెడ్ రూమ్స్ నిర్మాణాలకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ అనుమతులు మంజూరు విషయమై పూర్వపు నెల్లూరు జిల్లాలో భాగంగా ఉన్న కందుకూరు డివిజన్‌లోని గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్‌లలో నిర్మించిన రిసెప్షన్, డిసిగ్నేటెడ్ రూమ్స్ తాలూకు అనుమతులు విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నందు రికార్డులు తనిఖీ చేశారు. సమాచార కమీషన్ ఆదేశాల మేరకు (తరువాయి 4లో...)

## నెల్లూరు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం రికార్డులు తనిఖీ



# రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 23)
రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించడం ద్వారా వాటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటికి దారి తీసిన పరిస్థితులు, నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీని పై కలెక్టర్ స్పందిస్తూ రహదారి భద్రతకు సంబంధించిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెలరోజులపాటు ప్రత్యేక విజిలెన్స్ ఉండాలన్నారు. స్పీడు గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని గమనించి, పరిమితికి మించిన స్పీడుతో వెళ్తున్న వాహనాలపై జరిమానా విధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లాలో రోడ్డు భద్రతకు అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు అవసరమైన సత్వర వైద్య సహాయంతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఐరాడ్ యాప్ ను సమర్థంగా వినియోగించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ పై దృష్టి సారించాలన్నారు. జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనాలను (తరువాయి 4లో...)

నేడు
శంకుస్థాపన
చేయబోతున్న పనులకు..
పూర్తయిందని ప్రారంభోత్సవాలు చేయడం
ఎంత విడ్డూరం
జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

# ఎంత మోసం.. ఎంత దగా జగన్ ని జాతి క్షమించదు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 23)
వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి జగన్ చేసిన మోసాన్ని దగాని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తరు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేయబోతుంటే, నాడు పూర్తయినట్లుగా జగన్ జాతికి అంకితం చేయటం ఎంత విడ్డూరమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష జరుపుతారని చెప్పారు. 456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారన్నారు. కూటమి ప్రభుత్వం లో 18నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం 5ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేసినట్లు చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని ప్రగతిని వివరించారు. (తరువాయి 4లో...)

# జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 23)
మార్కాపురం జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రం ఆవిర్భావం అనంతరం మొట్టమొదటిసారిగా గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. (తరువాయి 4లో...)




# ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రంధాలయ చైర్‌పర్సన్‌గా సుచిత్ర వీరయ్య చౌదరి ప్రమాణస్వీకారం









మాగుంట కుటుంబానికి గత 30 సంవత్సరాలుగా మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఉన్నత చదువులు చదివిన సుచిత్ర చౌదరికి గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా పదవి ఇవ్వటం మంచి పరిణామం అన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థలను మరింత అభివృద్ధి పరిచి పదవికి తగిన వన్నె తేవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సుచిత్ర వీరయ్య చౌదరి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం వీరయ్య చౌదరి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి సుచిత్ర వేరయ్య చౌదరికి గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ గా పదవి ఇవ్వటం శుభ సూచకమన్నారు. ముప్పవరపు సుచిత్ర చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ తన పై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. పాఠకులకు గ్రంథాలయాలను మరింత చేరువ చేస్తానన్నారు. ఈ సందర్భంగా సుచిత్ర వీరయ్య చౌదరిని ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంఎం కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ కోటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, తాతా ప్రసాద్, కామేపల్లి శ్రీనివాసరావు, పోతినేని శ్రీనివాసరావు, తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 23)**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, అనుమోలు సుధాకర్, మండవ మురళీమోహన్, రాఘవరెడ్డి, రమణారెడ్డి, పిల్లి వెంకట్ నారాయణరెడ్డి, ఉన్నం శ్రీనివాసరావు, రమణయ్య, మన్నెం మల్లికార్జునరావు, పల్లపోతు రమేష్ బాబు, వెంకట్రావు, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మేలు జాతి దూడలే లక్ష్యంగా పశు వైద్య శిబిరం





**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 23)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ ప్రాపాల సౌజన్యంతో ఉచిత పశు వ్యాధి శిబిరన్న శుక్రవారం గొల్లపూడి గ్రామంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఒంగోలు సెమన్ బ్యాంక్ ఈవో, అరుసుమల్లి పిడిసిసి డైరెక్టర్ ప్రారంభించారు.ఇ సందర్భంగా శిబిరం నందు మేలు జాతి దూడల ర్యాలీ కార్యక్రమం నిర్వహించినంతరం దూడలను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు పర్చూరు ప్రాంతీయ పశు వైద్యశాల ఏడి మాధవి రైతులకు అందాజేసారు. ఈ శిబిరంలో అన్నంబొట్ల వారి పాలెం, కారంచేడు పశువైద్యశాల డాక్టర్స్ అరుణ, భాగ్యరాజ్ పశువులను పరీక్షించి ఉచితంగా మందులు అందిజేసారు. శిబిరంలో గేదెలకు, దూడలకు, జీవాలకు నట్టల నివారణ మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఏడి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు మేలు జాతి సెవెన్ సరఫరా చేస్తుందన్నారు. త్రిబుల్ ఎస్ సెమెన్ వీర్యాన్ని ప్రభుత్వం రైతులకు అతి తక్కువ రూ.150ల ధరకే అందుబాటులో వుంటుదని రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో పశుపోషకులు పశు వైద్య సిబ్బంది, పశుపోషకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంత మోసం..ఎంత దగా జగన్ ని జాతి క్షమించదు













వైసిపి ప్రభుత్వం 5ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, మేం 50 రోజుల్లోనే చేసి చూపించాం. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోక పోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం 456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతున్నట్లు మంత్రి చెప్పారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం అన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ, ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశాడని రామానాయుడు విమర్శించారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండుపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు, మార్కాపురం జేసీలు ఆర్ గోపాలకృష్ణ, పులి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఎస్ఈ అబుతలేం, ఈఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి





జాతీయ రహదారులపైనే నిలపకుండా చూసేందుకు ఆయా మార్గాలలో ప్రభుత్వం కల్పించిన వాహనాల నిలుపుదల ప్రదేశాలు, ఇతర సౌకర్యాల గురించి టోల్గేట్ల వద్ద వాహనదారులకు మైకుల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామంటూ ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డిటిసి సుశీల, మార్కాపురం ఆర్డీవో శ్రీచందన, రోడ్లు భవనాల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రవి నాయక్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస నాయక్, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవం



ఈ సమావేశానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్కాపురం పట్టణం శివారులోని ఎస్వీకేపీ కళాశాల మైదానంలో జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను చరిత్ర నిలిచిపోయే విధంగా ఉండాలన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రకటబందిగా నిర్వహించాలని అధికారులను చూచించారు. ఎవరికి ఎటువంటి పవాంఛన్య ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని అధికారులు డిఎస్పి నాగరాజు, సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణ, ఎమ్మార్వో చిరంజీవి అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంతో వెలుగులోకి పోలీస్ శాఖ అవినీతి

జరిగిన రికార్డ్స్ తనిఖీ కార్యక్రమంలో మొదటి అప్పిలేట్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి డి సుమతీ, పరిపాలనా అధికారి విజయకృష్ణ వర్ధన్, దరఖాస్తు దారుడు బాపట్ల జిల్లా, వేటపాలెం ఎన్ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రికార్డ్స్ తనిఖీ అనంతరం దరఖాస్తు దారుడు ఎన్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కోవిడ్ 19 సమయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సుమారు 70 పోలీసు స్టేషన్‌లలో నిర్మించిన రిసెప్షన్, డిసిగ్నేటెడ్ రూమ్స్ నిర్మాణానికి పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అనుమతులు లేకుండా నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ వారికి సైతం రిసెప్షన్, డిసిగ్నేటెడ్ రూమ్స్ నిర్మాణం జరగలేదని జిల్లా పోలీస్ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారని, చట్టాన్ని కాపాడాల్సిన పోలీసు శాఖ అనైతిక చర్యలకు పాల్పడి పెద్ద మొత్తంలో అక్రమ వసూళ్లకు పాల్పడటం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ వ్యవహారం పై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పంచాయతీరాజ్, మునిసిపల్, పోలీసు శాఖల నుండి పొందిన ఆధారాలతో అప్పటి జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అవినీతి వ్యవహారం పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు దరఖాస్తు దారుడు ఎన్ నాగార్జునరెడ్డి మీడియాకు తెలిపారు.

# అంబేద్కర్‌ను విస్మరించి జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుతున్న మనువాద ప్రభుత్వం

## దళితనేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

సకల జన ఓటు హక్కు ప్రదాత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విస్మరించి జాతీయ ఓటర్ల దినోత్సవం జరపటం ప్రభుత్వ మనువాదానికి నిదర్శనమని అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. శుక్రవారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ కుల మత భాషా ప్రాంత, లింగ వివక్ష లేకుండా స్త్రీ పురుషులందరికీ ఓటు హక్కు కల్పించిన భారత దేశ దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 21 సంవత్సరాలు నిండిన పురుషులకు చదువుతో సంబంధం లేకుండా ఆస్తులతో సంబంధం లేకుండా సకల జనులకు ఓటు హక్కు కల్పించిన ప్రజాస్వామ్య పరిరక్షకుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి రాకముందు కేవలం భూస్వాములకు , పన్నులు చెల్లించే వారికి, డిగ్రీ చదివిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉండేది మహిళలకు ఓటు హక్కు ఉండేది కాదు. కానీ భారతదేశంలో వేలాది ఏలగా కొనసాగుతున్న మనస్మృతి స్థానంలో మానవ హక్కులతో కూడిన రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టిన అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కు కల్పించారు అన్నారు. ఓటు హక్కు పై చర్చ సందర్భంగా మహాత్మా గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వానికి పన్నులు కట్టే వారికి మాత్రమే ఓటు హక్కు ఉండాలని సూచించారు. జోహార్ లాల్ నెహ్రూ మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉండాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ మాట్లాడుతూ



భూములు ఉన్నవారికి మాత్రమే ఓటు హక్కు ఉండాలని సూచించారు. కానీ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను ఆ దేశాల్లో నీ అంత పోకడాలను సైనిక పాలా నను పరిశీలించిన అంబేద్కర్ భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షణకై సకలజనులకు ఓటు హక్కు కల్పించారు అన్నారు. రాష్ట్రపతి కైనా రిక్షా కార్మికుడు కైనా ఒకే ఓటు ఒకే విలువ కల్పించారు అన్నారు. ఇంగ్లాండ్లో కూడా మహిళలకు అప్పటివరకు ఓటు హక్కు లేదు అన్నారు భారత దేశంలో అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కు కల్పించిన తరువాతనే ఇంగ్లాండ్లో కూడా మహిళలకు ఓటు హక్కు కల్పించారన్నారు కానీ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమైన ఓటు హక్కును కల్పించిన అంబేద్కరను విస్మరించి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రభుత్వాలు జరుపుతున్నాయన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం పేరుతో అంబేద్కర్ పేరు ఫోటో లేకుండా సినిమా హీరోయిన్ల, క్రీడాకారునిలా ఫోటోలుతో ప్రభుత్వాలు, టీవీలలో యాడ్ వేస్తున్నారన్నారు. అలాగే జిల్లా కలెక్టర్లు కూడా మొక్కుబడిగా జాతీయ ఓటర్ల దినోత్సవం రోజు కూడా అంబేద్కర్ గురించి ప్రస్తావించకుండా అంబేద్కర్ ఫోటో లేకుండా మామ అనిపిస్తున్నారు అన్నారు కావున భారతదేశ పౌరులందరికీ కులమత లింగ వివక్ష లేకుండా విద్య అవిద్య తేడా లేకుండా వజ్రాయుధం లాంటి ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ ఫోటోతో అంబేద్కర్ సేవలను కొనియాడుతూ ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

# గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు “అన్నా”అడుగులు

## పార్టీ గ్రామ కమిటీలకు శ్రీకారం వెలిగండ్ల గ్రామంలో అన్నా పర్యటన





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జనవరి 23)

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం,వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మరో అడుగు ముందుకేశారు. కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొనకనమిట్ల మండలం వెలిగండ్ల గ్రామం నందు మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, గ్రామ స్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా వెలిగండ్ల గ్రామం నందు సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# కిట్స్ ఈసీఈ విద్యార్థులకు బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్‌లో పారిశ్రామిక విజిట్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)

మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు ఒంగోలు బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్‌ను సందర్శించి పారిశ్రామిక విజిట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ పారిశ్రామిక విజిట్ ప్రధాన ఉద్దేశం విద్యార్థులకు టెలికమ్యూనికేషన్ రంగంలో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్?వర్క్ మౌలిక వసతులు, కమ్యూనికేషన్ వ్యవస్థల పని విధానంపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం.తరగతి గదుల్లో బోధించబడే సిద్ధాంత జ్ఞానాన్ని పరిశ్రమలో అమలులో ఉన్న ప్రాక్టికల్ విధానాలతో అనుసంధానం చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. విద్యార్థులకు ఈ విజిట్ సందర్భంగా స్విచింగ్ సిస్టమ్స్, ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్స్, బ్రాడ్‌బ్యాండ్ కమ్యూనికేషన్, ఆప్టికల్ ఫైబర్ టెక్నాలజీ, డేటా కమ్యూనికేషన్ , నెట్‌వర్క్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ వంటి కీలక సాంకేతిక అంశాలపై బీఎస్ఎన్ఎల్ అధికారులు సమగ్ర వివరణ ఇచ్చారు. టెలికమ్యూనికేషన్ సేవల నిర్వహణ, నాణ్యత నియంత్రణ, సేవల విస్తరణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లను కూడా విద్యార్థులకు వివరించారు. ఈ పారిశ్రామిక విజిట్ ద్వారా విద్యార్థులు పరిశ్రమలలో అవసరమైన టెక్నికల్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్, ప్రొఫెషనల్ అవగాహన పెంపొందించుకోవడంలో ఎంతో ఉపయోగపడిందని అధ్యాపకులు తెలిపారు. భవిష్యత్‌లో ఉద్యోగావకాశాలకు సిద్ధమయ్యేందుకు ఇలాంటి అనుభవాత్మక శిక్షణ ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఒక లిస్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా, నాక్ గుర్తింపు పొందిన కళాశాలగా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేయడానికి నిరంతరం పారిశ్రామిక విజిట్?లు, వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది. పరిశ్రమ, విద్యా సంస్థల మధ్య అనుసంధానంతో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని పారిశ్రామిక విజిట్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.







# సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

ఒంగోలులో మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర శుక్రవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యఐటీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, పార్లమెంట్ సెక్రటరీ దార్ల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మద్దిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, తెళ్ళ మనోజ్ కుమార్, మరెళ్ల శేషయ్య, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, మద్దినేని హరిబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు అబ్బురి శ్రీనివాసరావు, మండవ జయంత్ బాబు, కూనంనేని లోకేష్, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాద్, పత్తిపాటి వెంకటేశ్వర్లు, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నందిగం కోటయ్య, డైరెక్టర్‌లు పైడి నాగేశ్వరరావు, కొణిజేటి ధనుష్, దుగ్గినేని నరసింహారావు, కంకణాల గోపి, ప్రభాకర్, తిరుపతిస్వామి, బోడపాటి చంద్రశేఖర్, దాసరి రమేష్, ఆరోన్, అంకిరెడ్డి, వరప్రసాద్ పాల్గొన్నారు.



# కరేడు గ్రామంలో ఘనంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 23)

మండలంలోని కరేడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాం ఆధ్వర్యంలో విద్య శాఖ ఐటి మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్, బాణా సంచాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, కరేడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నేలటూరి ఆదాము, సీనియర్ నాయకులు సుంకర చెంచురామిరెడ్డి, కన్నా ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు మెట్ట శ్రీనివాస్‌రెడ్డి, మంచిరాజు రాంబాబు, పెనుగొండయ్య, కరేటు గోపాల్, సంకెపాల్, చందర్రావు, రేగులగడ్డ శ్రీను, పిగిలి రమణయ్య, చిటా ప్రభాకర్‌రెడ్డి, పిల్లేటి హరిబాబు, గడ్డం నవీ, వల్లభుని రమణయ్య, బ్రహ్మయ్య, రామకోటయ్య, కత్తి మహేష్, హరికృష్ణ, రేగుల గడ్డ బ్రహ్మయ్య, కోమట్ల వెంకటరామిరెడ్డి, కొల్లి వెంకటరమణ, గుమ్మడి శ్రీను, వాయిల శ్రీను, కోటం గారి బాలమురళి, సెక్రెటరీ వెంకటేశ్వర్లు, పూలకోటయ్య, వాసు, సాయి, మర్రిపూడి వెంకయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సాయి పాఠశాలలో వసంత పంచమి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 23)

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి పాఠశాలలో శుక్రవారం “వసంత పంచమి” సందర్భంగా చదువుల తల్లి సరస్వతి దేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసము చేయించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యా, వాక్కు, బుద్ధి, వివేకం, కళలకు అధిదేవత మన సరస్వతి దేవి విద్యార్థులందరూ ఆ సరస్వతీ దేవి కృపాకటాక్షాలతో విద్య నేర్చుకొని ఉన్నత స్థాయిలో నిలబడాలని, విద్యార్థుల అందరికీ ఆ సరస్వతి దేవి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ మౌనిక, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్య



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 23)

బుధవారం జరిగిన హత్య కేసు పై ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలం లాల శీను దోర్నాల గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుండి కూల్ డ్రింక్ షాపు వ్యాపారం నిర్వహిస్తున్నారు. చెడు వ్యసనాలకు బాని సై ఆర్థికంగా బలహీనపడటంతో తన భార్య ఝాన్సీ మరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో దానికి ఆమె తమ్ముడు అశోక్ కుమార్ సహకరిస్తున్నాడనే విషయం పై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత నవంబర్ నెలలో మృతుడు గంజాయి విక్రయిస్తుండగా దోర్నాల పోలీసులు అరెస్ట్ చేసి ఒంగోలు పోలీస్ స్టేషన్ కి తరలించారు. భార్య బెయిల్ గురించి పట్టించుకోవడంతో బయటకొచ్చిన తర్వాత మీ అంతు చూస్తానని బెదిరించాడు. బెయిల్ నుంచి వచ్చిన తర్వాత తనకు ప్రాణ హాని ఉందని గ్రహించిన భార్య భర్తను హత్య చేయుటకు ఒక పథకం పన్ని ఒంగోలు జైలు నుండి బెయిల్ పై బయటకు తీసుకొచ్చి పథకం ప్రకారం బద్వీడు చెర్లోపల్లి గ్రామానికి మధ్య అంకాలమ్మ దేవస్థానం సమీపాన వచ్చే సరికి కళ్ళలో కారం కొట్టి హత్య చేశారని మీడియా సమావేశంలో డిఎస్పీ నాగరాజు తెలిపారు. ఈ కేసును త్వరితగతిన చేధించినందుకు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, సిఐ అస్సాన్, పెద్దారవీడు ఎస్ఐ సాంబశివయ్యలను ఎస్పీ హర్షవర్ధన్ అభినందించారు.

# ప్రజా శ్రేయస్సు కోసం తాను నిరంతం పని చేస్తా
# ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

ప్రజా శ్రేయస్సు కోసం తాను నిరంతం పని చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన ఏడాదిలో గాంధీ పార్కు, కోర్టు సెంటర్, కొత్త మార్కెట్, కొత్తపట్నం బస్టాండ్ వంటి ప్రాంతంలో అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. వాటితో పాటుగా నగరంలో రోడ్లు కాలువ పనుల కోసం కోట్ల రూపాయలను వెచ్చించి పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిపిఎస్, ఎల్‌ఆర్ఎస్ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2026 సంవత్సరంలో ట్రంకు రోడ్డు విస్తరణ పనులతో పాటు అమృత్ పథకం ద్వారా నగర ప్రజలందరికీ ప్రతిరోజు



తాగునీరు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నేతృత్వంలో నగరపాలక






సంస్థ అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. గడిచిన ఏడాది రెవిన్యూ ఆదాయాన్ని పెంచిన మున్సిపల్ సిబ్బందికి ఎంపీ మాగుంట అభినందనలు తెలియజేశారు. కార్పొరేషన్ నందు నూతన భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలను అందిస్తానని హామీ ఇచ్చారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మాగుంట కుటుంబం ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అనంతరం యువ నాయకులు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజుని పురస్కరించుకొని ఎమ్మెల్యే దామచర్ల ఎంపీ మాగుంటతో పాటు మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు కార్పొరేటర్లు మునిసిపల్ సిబ్బంది సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)

టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా ఆధ్వర్యంలో యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శుక్రవారం పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం రూ.2 లక్షల ఆస్తి నష్టం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 23)

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక నిరుపేద కుటుంబం వీధిన పడింది. మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి ఎస్సీ కాలనీలో చోటుచేసుకున్న ఈ అగ్ని ప్రమాదంలో మురారి శ్యామల అనే మహిళకు చెందిన ఇల్లు పూర్తిగా కాలి బూడిదైంది. బాధితురాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం ఇంట్లో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇల్లంతా వ్యాపించడంతో ఇంట్లోని సామాగ్రి, నిత్యావసరాలు, ఇతర విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు శ్యామల కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ప్రమాద సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. నిరుపేదరాలైన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరుతున్నారు.

## ఎమ్మార్వో కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 23)

మండలంలోని తాడివారిపల్లి, తర్లుపాడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ, ప్రతి పౌరుడు నిర్భయంగా, స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ఎమ్మార్వో కే కిషోర్ కుమార్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించి, మతం, కులం, వర్గం, భాష వంటి భేదాలకు లోను కాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు ఓటర్లుగా విద్యార్థులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీ చరణ్, ఎలక్షన్ సూపర్వైజర్ లక్ష్మీరెడ్డి, ఎలక్షన్ ఆపరేటర్ విష్ణు, టైపిస్టు ఆదినారాయణ, కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు, బిఎల్వోలు చెన్నయ్య, రసూల్, రాజేశ్వరి, దుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలి

**బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్**

**టు వీలర్ నడిపేవారందరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి**

**ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 23)

అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ హై స్కూల్ నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు వాక్థాన్ కార్యక్రమంలో యంపి, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా యంపి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అనుకోకుండా జరిగే ఈ రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లైసెన్స్ పొందేవరకు వాహనాలను నడపవద్దని విద్యార్థులను కోరారు. ఎక్కువగా ప్రమాదాలకు గురి కావడం వలన వారి పిల్లలు అనాథలు అవుతున్నారని రెస్పాన్సిబుల్ డ్రైవింగ్ చెయ్యాలని అన్నారు. అధిక స్పీడు తో వాహనాలను నడపడం ప్రమాదాలకు కారణమౌతుందన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు నరేంద్ర వర్మ మాట్లాడుతూ టు వీలర్ నడిపేవారందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రమాదాలలో హెడ్ ఇంజురీస్ వల్ల యువత ఎక్కువగా ప్రాణాలను కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా మరియు పోలీస్ శాఖలకు సూచించారు. ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్టు ధరించాలని, సెల్ ఫోను మాట్లాడుతూ వాహనాలను నడపడం తగదని అన్నారు. రూల్స్ పాటించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ రూల్స్ ను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం చివరిలో ఎంపి విద్యార్థులచే రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామరెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ, మున్సిపల్ కమీషనర్ జి రఘునాథరెడ్డి, ఆర్‌టిసి ఆర్ఎం సిహెచ్ విమల, టౌన్ సిఐ రాంబాబు, రవాణా శాఖ అధికారులు, సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్, అగ్రికల్చరల్ కాలేజ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.










## లోకేష్ పుట్టినరోజు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

**విజేతలకు నగదు బహుమతులు అందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలన్న ఎమ్మెల్యే**

**ఏఎంసీలో ఖాళీ స్థలాన్ని గ్రౌండ్‌గా మారుస్తామని హామీ**





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 23)

కందుకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గల ఖాళీ స్థలాన్ని ఆటల కోసం ఉపయోగించేలా ఏర్పాటు చేస్తానని కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏఎంసీ ఆవరణలో తెలుగు యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, ఎమ్మెల్యే నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందించారు. టోర్నమెంట్ నిర్వహించిన యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అభిమాన నాయకుడు లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమమని అన్నారు. పుట్టినరోజు కూడా విదేశాల్లో ఉండి, రాష్ట్రం కోసం కష్టపడుతున్న లోకేష్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే లోకేష్ రాష్ట్ర అభివృద్ధి బాధ్యతలను నెత్తిన ఎత్తుకున్నారని, గొప్ప ఆలోచనలు, భవిష్యత్తు వైపు చూపు కలిగిన నాయకుడిగా ఎదిగారని ప్రశంసించారు. కందుకూరు పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన టీంకు 55,516 రూపాయలు, రెండవ టీంకు 35,116 రూపాయల నగదు బహుమతులను ఎమ్మెల్యే అందించారు. యువత ఆటలకు ప్రాధాన్యమిస్తే మానసిక శారీరిక ఉల్లాసం కలుగుతుందని క్రీడాకారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, జనసేన పట్టణ అధ్యక్షులు కల్లగుంట కళ్యాణ్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపిఇడబ్ల్యుఐడిసి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, షేక్ మున్న, షేక్ సలాం, ముచ్చు శ్రీను, మురారి శెట్టి సుదీర్, టోర్నమెంట్ నిర్వాహకులు రావి రాము, పి షాకత్ అలీ, ఎస్ కొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరిపించిన ఎన్‌ఆర్ఐ రఫీ

**భారీగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు**

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 23)



గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు, కంభం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నారై రఫీ ఆధ్వర్యంలో కంభం చౌక్ సెంటర్‌లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి యువత సాధికారత, విద్య, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నారా లోకేష్ చేసిన కృషికి గౌరవ సూచకంగా, ప్రశంసగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, స్థానిక మద్దతుదారులు పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తారు. ప్రజలలో సానుకూలత, ఐక్యత, స్ఫూర్తిని పెంపొందిస్తూ, జన్మదిన వేడుకలను సరళంగా, ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఇలాంటి జన్మదిన వేడుకలు నారా లోకేష్ మరెన్నో జరుపుకోవాలని అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ రాజకీయంగా దిగ్విజయంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని కోరుకుంటూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఫీతో పాటు ముఖ్య అతిథులుగా గోనా చెన్నకేశవులు (రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీ), కొత్తపల్లి శ్రీనివాసులు (జెడ్‌పిటీసి), సయ్యద్ అనీస్ అహ్మద్ (మాజీ ఎంపిటీసి, ముస్లిం మైనారిటీ నాయకులు), బిజ్జాల కిషోర్, ఖాదర్ హుస్సేన్, ఖాదర్ (చమన్), మున్నా (అర్బన్ కాలనీ), అన్నం నాగేశ్వరావు, హైటెక్ మున్నా, కటికల భాస్కర్, హైటెక్ అస్లాం, ఖాసీం, శంకర్, రాజా, మహబూబ్ బాషా (రైల్వే, ముస్లిం మైనారిటీ నాయకులు) కంభం మండల బీజేపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# హాస్పిటల్ అభివృద్ధికి సహకరించండి ఎమ్మెల్యే ఇంటూరి పిలుపు

**పేదలకు కార్పొరేట్ వైద్యం అందాలన్నదే లక్ష్యం**
**లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏరియా ఆసుపత్రికి**
**రూ.2.25 లక్షల విలువైన పరికరాలు, వస్తువులు అందజేత**
**దాతలను అభినందించి, సత్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 23)**

పేదలకు వైద్యపరంగా విశేష సేవలందిస్తున్న కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దాతల సహాయంతో ఆసుపత్రికి పలు రకాల వైద్య పరికరాలు, వస్తువులను ఆయన అందించారు. ఈసీజీ మిషన్, బీపీ మిషన్లు, నెబ్యులైజర్లు, బెడ్లు, స్టాండ్లు, ఇంకా 2.25 లక్షల విలువైన పలు వస్తువులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గానికి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు 50వేల రూపాయలు విరాళాన్ని అందించారు. విరాళాలు అందించిన దాతలు అందరిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఎక్కువ విరాళాలు ఇచ్చిన పట్టణ ప్రముఖులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, బొగ్గవరపు వెంకట నరసింహంలను ఎమ్మెల్యే సత్కరించారు. తనను కలవడానికి వచ్చేవారు తీసుకొస్తున్న శాలువాలు, పూలదండలు ఎవరికి ఉపయోగ పడవని, వాటి బదులుగా ఆసుపత్రి అభివృద్ధికి విరాళాలు, వస్తువులు అందిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ ఇంద్రాణి, ఆర్ యంఓ డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రమాప్రియ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, ముప్పల భూషయ్య, శిగా తిరుపాలు, మీనా కూమరి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, మురారిశెట్టి సుధీర్, ఏరియా హాస్పిటల్ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఈ నారి సీఆర్పీలకు రెండో రోజు శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)**

మార్కాపురం మండలంలోని ఎస్సీ, బీసీ కాలనీలో గల వెలుగు కార్యాలయం నందు ఈనారి సిఆర్పి లకు రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్డిఏ వెలుగు అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈనారి సిఆర్పిలందరికీ నూతనంగా ఏర్పాటు చేయబడిన ఈ వ్యవస్థ వలన స్వయం సహాయక సంఘాలకు వ్యక్తిగత కుటుంబ సమాచారం యాప్‌లో పొందుపరచుతో పాటు మన డబ్బులు మన లెక్కలు సిఆర్పి ఈనారి లకు కేటాయించబడిన 10 సంఘాలకు సంబంధించిన వంద మంది సభ్యులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి పుస్తక నిర్వహణ సక్రమంగా చేసుకునే విధంగా తీసుకున్న రుణాలను సద్వినియం చేసుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి సంఘ సభ్యులు అభివృద్ధి చెందే విధంగా సీఆర్పీలు ఈనారీలు వివోఏలు గ్రామాలలో చక్కగా పనిచేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా అందరూ సిబ్బందితో పాటుగా పనిచేయాలని తెలియజేశారు. సదానంతరం సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అయిన కే లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ సీఆర్పీలు జీవనోపాదుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి సభ్యురాలికి పొందిన రుణం ద్వారా యూనిట్లను ఏర్పాటు చేసుకోవడం, తీసుకున్న రుణాన్ని ప్రతి నెల తిరిగి చెల్లించే పద్ధతి నేర్పించడం సమావేశాలు పుస్తక నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పిచ్చయ్య, సీసీ నాగయ్య, మనో కుమారి, సిఆర్పిలు, ఈనారిలు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు పెన్నులు, మిఠాయిలు పంచిన జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవ





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 23)**

రాష్ట్రం క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళంతో ప్రజల్లో చైతన్యం నింపారని, రాష్ట్ర భవిష్యత్ సుభిక్షంగా ఉండాలంటే ప్రజలకు అండగా లోకేష్ ఉండాలని బాపట్ల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి నక్కల వీర రాఘవులు అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు శుక్రవారం చిన్నగంజాం మండలం కడవకుదురులో నక్కల వీరరాఘవులు అధ్వర్యంలో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కడవకుదురు జిల్లా పరిషత్ హై స్కూల్లో నందు విద్యార్థులకు పేన్నులు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నక్కల వీరరాఘవులుతో పాటు దేవతోటి నాగరాజు, వడ్లమూడి శ్రీనివాసరావు, గడ్డేటి తిరపతిరావు, మాదాసు ప్రసాదు, అనంత వెంకటేశ్వరావు, చల్లా వెంకటరావు, ఉదయ్ బాస్కరరావు, డి కృష్ణ, ఎం బ్రహ్మయ్య, నామన లక్ష్మణ్, నక్కల వెంకటరావు, మర్రి సబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పియస్ఆర్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాల్గొని కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)**

ఒంగోలు నగరంలో కర్నూల్ రోడ్డు సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ లో మద్దిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర విద్య &ఐటీ శాఖ మంత్రివర్యులు జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్ని కేక్ కట్ చేసి మానసిక వికలాంగులకు భోజనం అందించిన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నారా లోకేష్ కృషితో మన రాష్ట్రానికి అనేక ఇన్వెస్ట్మెంట్ వస్తున్నాయని, యువ నాయకుడు ఇప్పుడు వరకు చేసిన దానికంటే ఇంకా ఎక్కువగా నారా లోకేష్ రాబోయే కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపే విధంగా ఇంకా కృషి చేయాలని కోరారు, రాష్ట్ర ప్రజలు కూడా కోరుకుంటున్నారని తెలిపారు, మన రాష్ట్రానికే కాకుండా దేశానికి ప్రాముఖ్య నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మండవ మురళి, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుందూరి నాగేశ్వరరావు, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.











## రక్తదానం చేసిన ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 23)**






ఐటి విద్య ఆర్టిజి శాఖల మంత్రి యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ తన మిత్ర బృందంతో కలిసి బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆకుపాటి వెంకటేష్‌ని అభినందించారు. అనంతరం బ్లడ్ డొనేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, ఇండ్ల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 23)**

హనుమంతునిపాడు తహశీల్దార్ ఆదేశాల మేరకు స్థానిక కస్తూరిబాయి విద్యాలయంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి ఎస్‌వీవీఈపీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు 18 సంవత్సరములు రాగానే ఓటు హక్కుకు నమోదు, ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. దీనిలో భాగంగానే విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. విజేతలకు జనవరి 25వ తేదీన జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమంతునిపాడు మండల తహశీల్దారు రాబోయే పదో తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబాయి కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)**

పొదిలి పట్టణ పెద్ద బస్టాండ్ సెంటర్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి భారీ కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అద్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ మండల పార్టీ అద్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, పొదిలి పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాసీం, భారీ ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## 201 మంది రక్తదానం చేసిన వైనం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 23)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం పట్టణంలో బి కన్వెన్షన్ హాల్లో శుక్రవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడానికి పోటీపడ్డారు. ఈ సందర్భంగా 201 మంది అనగా 201 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ రక్తదానంలో మార్కాపురం జిల్లా ఆసుపత్రి, ఒంగోలు రిమ్స్ హాస్పటల్ సిబ్బంది వారు సంయుక్తంగా పాల్గొని రక్తాన్ని సేకరించారు. రక్తదానం అనంతరం కందుల రోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ బాబు జన్మదినం తనకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పండుగ వంటిదన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





















# గుండెపోటుతో యువ రైతు మృతి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఒక యువ రైతు గుండెపోటుతో కుప్పకూలిపోయిన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన మన్నెం అలియాస్ మన్నం శ్రీను (41) పొలం వెళ్లి అక్కడే గుండెపోటుకు గురై కుప్పకూలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. మధ్యాహ్నం మిరప చేలో కూలీలు పనిచేస్తుండగా పర్యవేక్షించేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా అక్కడే కుప్పకూలిపోయినట్లు తెలిపారు. వెంటనే చీమకుర్తికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీను మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# వేముల కోటలో ఎంపీడీవో సందర్శన




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మార్కాపురం మండలం వారు వేములకోట గ్రామ సచివాలయము విజిట్ చేయడం జరిగింది. సచివాలయంలో నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను సచివాలయ సిబ్బందితో మాట్లాడి సర్వే ప్రోగ్రెస్ ఇంప్రూవ్ చేయవలెను అని సూచించడం జరిగింది. ప్రోగ్రెస్ తక్కువగా ఉన్న సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. అలాగే సిటిజన్ కేవైసీ, హౌస్ టాక్స్ కలెక్షన్, మాండేటరీ బయోమెట్రిక్ వంటి సర్వేల ప్రోగ్రెస్ పెంచవలెనని పంచాయతీ అభివృద్ధి అధికారి వారికి, ఇతర సచివాలయ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

# 50 హెచ్‌పీ ట్రాక్టర్ డోజర్ లిఫ్టర్‌ను ప్రారంభించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)**

సుమారు రూ.22 లక్షల 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా ఒంగోలు నగరపాలక సంస్థ కొనుగోలు చేసిన 50 హెచ్‌పీ ట్రాక్టర్ డోజర్ లిఫ్టర్‌ను శుక్రవారం ఒంగోల్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు చేత ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కే వెంకటేశ్వరరావుతో పాటు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఎంఈ, ఏఈలు, ఎంహెచ్‌వో, ఇతర నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# 1048 మంది లబ్దిదారులకు క్రెడిట్ కార్డులు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం తిరువనంతరంలో పీఎం స్వనిది లబ్దిదారులకు క్రెడిట్ కార్డులు పంపిణి కార్యక్రమము ప్రారంభించారు. ఇందులో భాగంగా, ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 1048 మంది లబ్దిదారులకు పీఎం స్వనిది పథకం ద్వారా సుమారు 3 కోట్ల 19 లక్షల రూపాయలను మెప్మా ద్వారా వారికి అందచేయు కార్యక్రమం ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కే వెంకటేశ్వరరావు, మెప్మా సిఎంఎం సంతోష్ కుమార్, మెప్మా సిఓ, ఆర్‌పిలు, పిఎం స్వనిథి లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దాదా

**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 23)**

కంభం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తా షేక్ హుస్సేన్ (దాదా) పాల్గొని విద్య శాఖలో ఎన్నో సంస్కరణలు తెచ్చి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించడంలో తనదైనటువంటి కృషిని చేస్తున్నారని అదేవిధంగా విద్యాశాఖలో ఎటువంటి రాజకీయ తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్క పథకానికి స్వాతంత్ర సమరయోధులు దేశ భక్తుల పేర్లను పెడుతున్నారని ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకేష్ సీఎం కావాలన్నదే మా అందరి కోరిక
# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



ఆయన వెంటే నా ప్రయాణం
రాష్ట్రం కోసం ఆయన పడుతున్న తపనకు హాట్సాఫ్
అభివృద్ధిలో లోకేష్ బాబు నిరంతర శ్రామికుడు
టీడీపీ కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు
ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో కేక్ కటింగ్
భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన నేతలు, కార్యకర్తలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 23)

తెలుగుదేశం పార్టీ యువకిశోరం, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టిన రోజు వేడుకలను కందుకూరులోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కేక్ కట్ చేసి లోకేష్ బాబు కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజవర్గం అన్ని ప్రాంతాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, లోకేష్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరంగా కష్టపడుతున్న లోకేష్ బాబు ముఖ్యమంత్రి కావాలన్నదే పార్టీలో అందరి కోరిక అన్నారు. జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను అంతం చేయాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్రంలో లోకేష్ పాదయాత్ర చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతో మందికి రాజకీయంగా అవకాశం కల్పించి, తనతో పాటు అనేక మంది ఎమ్మెల్యేలు కావడానికి కారణం లోకేష్‌ని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. గెలిచినప్పటి నుంచి తమను సొంత అన్నదమ్ముల్లాగా చూసుకుంటున్నారని నాగేశ్వరరావు చెప్పారు. అడగగానే అపాయింట్మెంట్ ఇవ్వడం, చిన్న మెసేజ్ చేసినా వెంటనే స్పందించటం లోకేష్ కు ఉన్న గొప్ప వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అభివృద్ధి పనులు కోసం అడగ్గానే నిధులు మంజూరు చేసి పెద్దమనసు చాటుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో



ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కూడా దక్కని ఎమ్మెల్యేలను మన ప్రాంతంలోనే చూశామని నాగేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పుట్టినరోజును కుటుంబ సభ్యులతో జరుపుకోకుండా, రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావాలన్న ఆలోచనతో విదేశీ పర్యటనలో బిజీగా తిరుగుతున్న యువ దార్శనికుడు లోకేష్ అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. తన రాజకీయ ప్రయాణం లోకేష్ వెంటనే సాగుతుందని, ఆయన సారథ్యంలో కందుకూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. నారా లోకేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక




పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ాూజుఔ×ణజ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు పార్టీ నాయకులు నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదరవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ మున్నా, షేక్ సలాం, ముచ్చు శ్రీను, కొత్తూరి సుధాకర్ మురారి శెట్టి సుదీర్, మురారిశెట్టి శ్రీకాంత్, నియోజకవర్గంలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సహాయాల్లో కందుకూరు టాప్
# కూటమి ప్రభుత్వంలో 10 కోట్లకు పైగా విడుదల

ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామన్న ఎమ్మెల్యే ఇంటూరి

టిడిపి కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులకు రూ.45.27 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 23)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యధికంగా కందుకూరు నియోజకవర్గానికి ఆర్థిక సహాయాలు మంజూరైనట్లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కందుకూరు లోని టిడిపి కార్యాలయంలో మందికి లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న పేదల కోసం దరఖాస్తు చేసిందే తడువుగా ఆర్థిక సహాయాలు అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు కందుకూరు నియోజకవర్గంలో 10 కోట్లకు పైగా నిధులు అందించామని తెలిపారు. అత్యధికంగా చెక్కులు మన నియోజకవర్గానికి రావడం అదృష్టమని, అందుకు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. పేదలకు మేలు చేసేందుకు చంద్రబాబు నాయుడు ఎంతగా తపిస్తున్నారో ప్రజలు గమనించాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఆదరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఉలవపాడు మండలంలో 20 మంది లబ్ధిదారులు రూ.21.63 లక్షలు, లింగసముద్రం మండలంలో 18 మంది లబ్ధిదారులు రూ.9.30 లక్షలు, గుడ్లూరు మండలంలో 15 మంది లబ్ధిదారులు రూ.14.34 లక్షలు మొత్తం 53 మంది లబ్ధిదారులు రూ.45.27 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఆరోగ్య పరిస్థితి కొరకు ఇంత పెద్ద మొత్తంలో సీఎంఆర్ నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు యువ నాయకులు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండలపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఎపిఇడబ్ల్యుఐడిసి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదరవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ మున్నా, షేక్ సలాం, ముచ్చు శ్రీను, కొత్తూరి సుధాకర్, మురారిశెట్టి సుధీర్, మురారిశెట్టి శ్రీకాంత్, నియోజకవర్గంలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 23)

మండల కేంద్రమైన ఉలవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల స్థాయి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో బి సురేష్ అజెండా పలు అంశాలపై మాట్లాడటం జరిగింది. మండల స్థాయి ఉన్నతాధికారులు పలు సమస్యలపై వివరణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేష్, ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచులు మండల స్థాయి వివిధ శాఖల ఉన్నతాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి.





ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు కేక్ కట్ చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ యువగళం ద్వారా లోకేష్ తన సత్తా ఏమిటో నిరూపించుకున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించిన నారా లోకేష్ విరివిగా పెట్టుబడులను ఆకర్షించి లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు నడిపించగల గొప్ప వ్యక్తిగా నారా లోకేష్ నిరూపించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, మాజీ చైర్మెన్ కామేపల్లి శ్రీనివాసరావు, టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, నాయకులు పాలూరి వెంకటేశ్వరరెడ్డి, పాలపర్తి లక్ష్మీనారాయణ, గడ్డం ఆదినారాయణ, గోగినేని రామారావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అట్లూరి వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాళ్లు రావుల పద్మజ, బోను దుర్గా, బీరం అరుణారెడ్డి, గంగవరపు పద్మావతి, కొక్కిలగడ్డ లక్ష్మీ, శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 23)

స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఈనారి సిఆర్పిఎస్ లుగా ఎంపికైన వారికి ఏపిఎం శ్రీనివాస్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమం ద్వారా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం వివిధ రకాల పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు స్వయం సహాయక సంఘాలు అభివృద్ధికి చేకూరాలంటే గ్రామస్థాయిలో మహిళ సమైక్యలు బలోపేతం కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి 10 సంఘాలు ఒకరు చొప్పున సంఘ సభ్యులను ఈనారి సిఆర్పి ఎస్లుగా గుర్తించి సర్ఫ్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఈ నారీలు పాల్గొన్నారు.

## వాసవి విద్యా కేతన్‌లో వసంత పంచమి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)

**మార్కాపురం పట్టణంలో వాస్తవి స్కూల్ నందు** వసంత పంచమి శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెస్పాండెంట్ కే రంగయ్య, రంజిత్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రంగయ్య మాట్లాడుతూ వసంత పంచమి అంటే చాలా పవిత్రమైన రోజు దీనిని శ్రీ పంచమి అని అంటారు. అంతేకాక వసంత పంచమి అనేది మాఘమాసం శుక్ల పంచమి నాడు జరుపుకునే పండుగ అన్నారు. అంతేగాక సరస్వతి దేవి కటాక్ష అనుగ్రహం పొందాలంటే అందరూ దేవాలయాలలో వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని అన్నారు. సరస్వతి దేవికి పంచమామృతాలతో అభిషేకం, సుగంధం భరిత పరిమళాలతో పుష్పమాలతో అలంకరణ చేస్తారు. అంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాలలో పూజా కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పైగా చిన్నారులు అక్షరాభ్యాసం చేయించారు. అలాగే చిన్నారులను పురోహితుల చేతులతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సాంకేతిక అభివృద్ధి లోకేష్ తోనే సాధ్యం యాగంటి

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 23)
ఐటీ రంగ అభివృద్ధి నారా లోకేష్ తోనే సాధ్యమవుతుందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున్‌రావు మాచర్ల పట్టణం తన కార్యాలయంలో కేక్ కట్ చేసి యువగళం నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పెట్టుబడుల సాధనలో అగ్రగామిగా నిలుపుతూ, యువతకు ఉద్యోగ–ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న మీ నాయకత్వం ప్రశంసనీయం తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలు అందరికి కూడా గర్వకారణమని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా నవ్యాంధ్ర నిర్మాణానికి దూరదృష్టితో పనిచేస్తూ, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న తీరు స్ఫూర్తిదాయకం అని వెల్లడించారు. యువతకు ఆత్మవిశ్వాసాన్ని నింపే యువనేతగా, పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రజా సేవకు పునరంకితమవుతున్న మీ అంకితభావం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని వెల్లడించారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు లోకేష్ బాబు అని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం కోసం భారతదేశంలో మొట్ట మొదటి సారిగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్ బాబుదే అని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తలను తన గుండెల్లో పెట్టుకుని భరోసా కల్పిస్తున్నారు నారా లోకేష్ బాబు ని తెలియజేశారు. భగవంతుని ఆశీస్సులతో మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజా సేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని యాగంటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అద్వైత్ ప్రీ స్కూల్‌ను ప్రారంభోత్సవం చేసిన టిడిపి ఇన్చార్జ్ రితేష్‌రెడ్డి






(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 23)
బద్వేలు పట్టణంలో వినూత్న ఆలోచనలతో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ప్రాతికపదిన ఎన్జీవో కాలనీ కోర్టు వీధిలో ఏర్పాటు చేయబడ్డటువంటి అద్వైత్ ప్రీస్కూల్ను బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి బద్వేలు అర్బన్ పట్టణ సిఐ లింగప్ప, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి చేతుల మీదుగా ప్రారంభించారు. బద్వేల్ పట్టణంలో మునిపెన్నడూ లేనివిధంగా ప్రప్రథమంగా అద్భుతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో ఏర్పాటు చేసినటువంటి ఈ ప్రీస్కూల్ ద్వారా పిల్లలకి ఘనమైన విజయాలు అందించాలంటూ, పిల్లలకు మంచి ఫౌండేషన్ ఏర్పాటు చేయాలంటూ అద్వైత్ ప్రీస్కూల్ నిర్వహణకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్‌రెడ్డి, పలువురు నాయకులు స్కూల్ యాజమాన్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు కాలేషా ఆధ్వర్యంలో 16 మంది రక్తదానం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)
యువ నాయకుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని బి కన్వెన్షన్ హాలు నందు భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి పట్టణం నుంచి సుమారు 19 మంది యువత రక్తదానం చేసేందుకు మూడు వాహనాల్లో బయలుదేరారు. రక్తదాన శిబిరం చేరుకున్న యువత ఎమ్మెల్యే నారాయణరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారందరు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆప్యాయంగా పలుకరించి వారికి సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానాల్లో కల్లా రక్తదానం ఎంతో విలువైనదన్నారు. ఓ మనిషిని బ్రతికించేందుకు ఈ రక్తం ఎంతో అవసరమన్నారు. రక్తం విలువ తనకు తెలుసన్నారు. రక్తదానం చేసిన 16 మంది యువతను కాలేషా ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు షేక్ కాలేషా మాట్లాడుతూ తాము అందించే రక్తంతో మరొకరికి ప్రాణం నిలుస్తుందంటే అది తమకు ఎందో ఆనందాన్ని ఇస్తుందన్నారు. అటువంటి రక్తదాన కార్యక్రమంలో తాము పాలుపంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రక్తదానం చేసిన వారిలో పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ కాలేషా, టోని, వంశీ, బాబు, మధు, కిరణ్, జాకీర్, వెంకీ, అరుణ్, మొహమద్, మన్సూర్, జిందు, నారాయణ, రూబిన్, నగేష్, రబ్బాని తదితరులు ఉన్నారు.

# తాడివారిపల్లి జడ్పీ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు అండగా జనసేన

### జనసేన పార్టీ మండల రొడ్డ వెలుగొండ, సాయిల ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్, ప్యాడ్‌లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 23)
మండలంలోని తాడివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్, ప్యాడ్‌లను గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు రోడ్డా వెలుగొండయ్య, సాయిల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ మండల నాయకుడు వెలుగు కాశిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ నాయకుడు వెలుగు కాశీరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రతతో చదివి మీ భవిష్యత్తుకు మీరే బాటలు వేసేందుకు పదోతరగతి పరీక్షల్లో బాగా రాణించాలని అన్నారు. విద్యలో రాణించిన నాడు మీ కన్న తల్లిదండ్రులు కన్నా కలలు నెరవేరుతాయన్నారు. మీరు ఇచ్చిన మెటీరియల్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే కాక మీరు చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షిస్తూ జనసేన నాయకులు రోడ్డా వెలుగొండయ్య, సాయిలు విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ అభిమానాన్ని, ఉదారతను చాటుకున్న వారిని అభినందించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీమెటీరియల్, ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు. తాడివారిపల్లి జనసేన నాయకులు రొడ్డ వెలుగొండయ్య, సాయిలు తమ సొంత ఖర్చులతో సుమారు 25 మంది విద్యార్థుల పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలి ఆయన కోరారు. పదో తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలక దశ అని, దీనిని సద్విని యోగంచేసుకోవాలని ఆయన కూడా సూచించారు. పేద విద్యార్థులకు అండగా ఉండాలనే లక్ష్యంతోనే ఈ వితరణ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. రొడ్డ వెలుగొండయ్య, సాయిలును పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక జనసేన కార్యకర్తలు దాతల చొరవను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విఠల్, పంచాయితీ కార్యదర్శి అనూష, జనసేన మండల అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, రొడ్డ శ్రీనివాసులు, కొండెబోయిన సునీల్, గంజరపల్లి మహేష్, గుంటూ మోషే, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికేశ్వరంలో మిన్నంటిన లోకేష్ జన్మదిన వేడుకలు

### వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 23)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామంలో అత్యంత వైభవంగా, వినూత్న రీతిలో జరిగాయి. గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలో ఈ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. మంత్రి లోకేష్ పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ, భూమిపై " హ్యాపీ బర్త్‌డే టు కందుల విగ్నేష్ రెడ్డి అనే అక్షరాలను భారీగా చెక్కించి, వాటిని కర్పూరంతో అలంకరించారు. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటల సమయానికి ఆ అక్షరాలను వెలిగించి, బాణసంచా వెలుగుల మధ్య మంత్రికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మణికేశ్వరం గ్రామంలో వెలిగిన లోకేష్ నామం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లాతో పాటు ముఖ్య నేతలు మాధ్యూస్, అశోక్, ఆదినారాయణ, రవీంద్ర, రూబేను, పాంటింగ్, మౌలాలి, పున్నయ్య, రషీద్, అబ్దుల్లా, ప్రకాష్, ఉస్మాన్, కమలాకర్, సాల్మన్, ఫకీర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర యువతకు ఆశాకిరణంగా నిలుస్తున్న లోకేష్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల క్రీడా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 23)
కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ నందు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ స్పోర్ట్స్ క్యాంపస్ లో శుక్రవారం జరిగిన 12 వ వార్షికోత్సవ క్రీడా వేడుకలకు ముఖ్య అతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం, క్రీడలు ఎంతో ముఖ్యమని జిల్లా స్థాయిలో ఉన్నత విద్యాసంస్థల్లో ఒకటైన బి ఆర్ ఆక్స్ ఫర్డ్ మరింత ఎదగాలని ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకి ఉన్నత విద్య ను అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ తాము విద్యా సంస్థలను పెట్టింది ఆశ కోసం కాదని ఓ ఆశయం కోసమని, విద్యార్థుల కు మంచి విద్యను అందించడంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.













# వినుకొండలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 23)**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కార్యాలయంలో శుక్రవారం భారీగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పిలుపు మేరకు నియోజవర్గంలోని యువత భారీగా శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 43 కేజీల భారీ కేకును టిడిపి నాయకులు కట్ చేసి యువ నేత లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ విప్ జీవి సూచన మేరకు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. వినుకొండ మండలం విఠం రాజు పల్లి గ్రామంలో బధిరుల పాఠశాల నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లెజెండరీ రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ కెరటం నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. యువ గళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొట్టమొదటి నాయకుడు నారా లోకేష్ బాబు అని కొనియాడారు. యువ గళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ ఆథరైజ్డ్ వెహికల్స్ పై చర్యలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)**

ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు చెక్ చేస్తుండగా శుక్రవారం అన్ ఆథరైజ్డ్ వెహికల్స్ పై పోలీస్ స్టికెర్స్ అంటించడం, ప్రైవేట్ వాహనాలకు పోలీస్ సైరెన్‌లు కలిగి ఉండడం చట్ట ప్రకారం నేరం అని, ఆలా ఉన్న వాటిని తొలిగించారు. మరల ఇలా చేయకూడదని, చేసినచో చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్ తెలిపారు.

## నేతాజీ స్ఫూర్తితో కడప ఉక్కు సాధన కోసం యువత, విద్యార్థులు ఉద్యమించాలి

### నేతాజీ స్ఫూర్తితో జాబ్ క్యాలెండర్ కోసం ఉద్యమిద్దాం

### డివైఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని




**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 23)**

స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో విద్యార్థులు యువత కడప ఉక్కు కోసం పోరాడుదామని అలాగే జాబ్ క్యాలెండర్ కోసం పోరాటాలు సాగిద్దామని డివైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ? కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... దేశం కోసం వీరోచిత పోరాటాలు సాగించి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గ డగడలాడించిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అని ఆయన కొనియాడారు నాడు స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలకు యువతకు మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నీ కు స్వాతంత్రం ఇస్తామని పిడికిలి బిగించి దేశ ప్రజలను స్వతంత్ర పోరాటంలో నడిపించిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆయన అన్నారు ఆజాద్ హిందుహో?జ్ ఏర్పాటుచేసి బ్రిటిష్ సామ్రాజ్య సైన్యంలోనే పోరాటం సాగించి ప్రతి దేశ పౌరుడిని సైనికుడిగా దిద్ది పోరాటానికి సిద్ధం చేసిన ధైర్యశాలి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు జననం తేదీ తప్ప మరణం తేదీ లేని మహా యోధుడు నేతాజీ అన్నారు ఆయన స్ఫూర్తితో విభజన హామీ అయిన కడప ఉక్కు కోసం పోరాటానికి యువత సిద్ధం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు గడిచిన ఇన్ని సంవత్సరాలలో ముఖ్యమంత్రులు మారారు ప్రభుత్వాలు మారాయి తప్ప ఉక్కు పరిశ్రమ ముందుకు సాగలేదని అన్నారు రాబోవు పార్లమెంట్ సమావేశాల్లో అయినా కడప ఉక్కు కోసం అధికార ప్రతిపక్ష పార్టీలు ఎంపీల నిధులు రాబట్టాలని అన్నారు అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న జాబ్ క్యాలెండర్ లేదన్నారు రాష్ట్రంలో ఖాళీ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టాలని లేకుంటే నిరుద్యోగ యువతను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ పట్టణ నాయకులు ఎస్ ప్రవీణ్ కుమార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఉగ్ర ఆధ్వర్యంలో 450 మంది రక్తదానం

### అత్యధికంగా 131 మంది కనిగిరి పట్టణంలో... అత్యల్పంగా 21 మంది



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 23)**

టిడిపి యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక అమరావతి గ్రౌండ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర ఇచ్చిన పిలుపు మేరకు 450 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి టిడిపి నాయకులు కొబ్బరిబోండాల సుబ్బారావు కొబ్బరి నీళ్ళు సరఫరా చేశారు. కనిగిరి పట్టణానికి చెందిన 131 మంది యువకులు పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రక్తదానం చేశారు. పామూరు మండలం నుంచి 77 మంది, సిఎస్‌పురం నుంచి 76 మంది, కనిగిరి రూరల్ నుండి 54 మంది, హనుమంతునిపాడు నుంచి 52 మంది, వెలిగండ్ల నుంచి 39 మంది, పిసిపల్లి నుంచి 21 మంది మాత్రమే రక్తదానం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం నుండి అమరావతి గ్రౌండ్‌లో పండుగ వాతావరణం కనిపించింది. స్వచ్ఛందంగా టిడిపి శ్రేణులు రక్తదాన శిబిరంలో పాల్గొనడం యువ నేత నారా లోకేష్ పై వారికున్న అభిమానాన్ని తెలియజేసిందని ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. గత వైసీపీ పాలనలో ట్రిపుల్ ఐటి నిర్మాణం గురించి పట్టించుకున్న దాఖలాలు లేని పరిస్థితిలో ట్రిపుల్ ఐటి శంఖుస్థాపనకు తానే మరలా వస్తానని లోకేష్ ఇచ్చిన పిలుపు యువతలో మరింత ఉత్సాహం నింపింది. స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా తెలుగు యువత ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొనడం ఆనందదాయకమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, ఫిరోజ్, రమేష్, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, బొల్లా నరసింహారావు, రామయ్యలు అన్నారు.

అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు.




## 24న శ్రీగిరిలో వకుళారాధన

## మాతృమూర్తి ప్రాశస్త్యం పై ప్రముఖ కవి

### డాక్టర్ అద్దంకి శ్రీనివాస్‌చే ప్రసంగం

### 25న శ్రీగిరిలో రథసప్తమి వేడుకలు, ఆదిత్య హోమం

### శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23)**

శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మాతృమూర్తి ఆలూరు సీతారామమ్మ స్మృత్యర్థం ఈ నెల 24 వ తేదీ శనివారం సాయంత్రం 6,30 లకు ఒంగోలులోని శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వకుళారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు వెల్లడించారు. ప్రముఖ కవి మహర్షి బాదరాయణ్ వ్యాస సమ్మాన్ పురస్కార గ్రహీత డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ మాతృమూర్తి ప్రాశస్త్యం అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేస్తారని తెలిపారు. అలాగే ఈ నెల 25వ తేదీ రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు శ్రీగిరి ఆలయంలో శ్రీవారికి సూర్యప్రభ వాహన సేవ, ఆదిత్య హోమం జరుగుతాయని తెలిపారు. భక్తులు పై కార్యక్రమాల్లో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## చిన్నారుల చేత విద్యాభ్యాసం

## బెల్లంకొండ విజయలక్ష్మి





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)**

వసంత పంచమి పండుగ శ్రీ సరస్వతి శిశు మందిర్ పొదిలి పాఠశాల నందు, ఈ పండుగను విద్య జ్ఞానము కలల దేవత అయిన శ్రీ సరస్వతి దేవి అవతరణ దినంగా కూడా భావిస్తారు అని బెల్లంకొండ విజయలక్ష్మి చిన్నారులను వారి తల్లిదండ్రులను వసంత పంచమి పండుగ విశిష్టతను, అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన దేశ కి ఆజాతి హిందూ ఫౌజ్ను స్థాపించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గట్టి సవాలు విసిరారు అని చిన్నారులతో తల్లిదండ్రులు వారి పిల్లల విద్యాభ్యాసం అక్షరాభ్యాసము చేశారు, వసంత పంచమి సామాజిక సాంస్కృతిక ప్రకృతితో మానవ సంబంధం అజ్ఞానంపై జ్ఞాన విజయం గా భావిస్తూ సమాజ హితానికి మార్గదర్శకంగా చిన్నారులు ఎదగాలని, సర్వేజనా సుఖినోభవంతు అనే పరమార్ధంతో అందరూ హోమంలో పాల్గొన్నారు చిన్నారులకు పలకల పంపిణీ వాసవి క్లబ్ టీం సభ్యురాలు సోమిశెట్టి శ్రీదేవి, నాగేశ్వరరావు, ఇన్చార్జి హెడ్ మాస్టర్ కామేశ్వరి, ఉపాధ్యాయిని పరివారము, పెద్దలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తుంది

రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జనవరి 23)

అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణతో కలిసి శుక్రవారం సింగరాయకొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరాయకొండ మండలంలో సీసీ రోడ్లు, బీచ్ అభివృద్ధి వంటి రూ.13 కోట్ల విలువైన పనులు చేపట్టామన్నారు. సింగరాయకొండలోని ఆసుపత్రిలో ఉన్న పడకల సంఖ్యను 30కి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సుస్థిర అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు. అందులో భాగంగానే సింగరాయకొండలో 30 లక్షల రూపాయలతో నిర్మించిన పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ ను, 40 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించినట్లు చెప్పారు. మరో 30 లక్షల రూపాయల విలువైన సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రులు విదేశాల్లోని పెట్టుబడిదారులతో సంప్రదింపులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 35డివిజన్‌లో అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు

గోగినేని రామారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 23) ౹35డివిజన్ లో డివిజన్ నాయకులు సిరిగిరి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో టిఎన్‌టిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోగినేని రామారావు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం కోసం మొట్టమొదటిసారిగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్‌దేనని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేష్, 9 క్లస్టర్ ఇన్చార్జి పాడిబండ్ల వెంకటేశ్వర్లు, డి వెంకట్రావు కాకర్ల అంజయ్య అబ్బూరి వెంకటేశ్వర్లు ఘట్టమనేని అయ్యన్న, వేమూరి వెంకటేశ్వర్లు, బెజవాడ బుజ్జి, చలపతి, నల్లూరి హరిబాబు, సింగయ్య, టీడీపీ నాయకులు, నందమూరి అభిమానులు, కార్యకర్తలు పాల్గొని లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా రక్త దానం





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 23)

రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు యువగళం సారథి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని తదుపరి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, యర్రగొండపాలెం కన్వీనర్ వెంగల్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## జనిత్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 23)

స్థానిక జన స్కూల్ నందు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవిని పూజించారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అనంతరం కరస్పాండెంట్ పద్మజా మాట్లాడుతూ సరస్వతీ దేవి పుట్టినరోజును వసంత పంచమిగా జరుపుకుంటామని సరస్వతి దేవి విద్యా జ్ఞానం సంగీతాలకు మూల దైవమని విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ వసంత రుతువు ప్రారంభమయ్యే ఈ శుభ దినాన్ని వసంత పంచమి అంటారని ఈ రోజున సరస్వతి దేవిని పూజించడం వలన విద్యా బుద్ధి జ్ఞానం మెండుగా కలిగేటట్లుగా సరస్వతి దేవి ఆశీర్వదిస్తుందని విద్యార్థులకు తెలిపారు. పువ్వులు వికసించినట్లుగా విద్యార్థుల జీవితాలలో జ్ఞానజ్యోతి వికసించాలని క్రొత్త విద్యా ,కొత్త ఆలోచనలతో, కొత్త ఆరంభాలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సరస్వతి దేవి కృప కనికర కటాక్షాలు మెండుగా విద్యార్థులపై ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్వర్, కిషోర్, నాగూర్ వలి, రమాదేవి సుమలత, లక్ష్మి, లావణ్య, ఉష, శ్రీలక్ష్మి, అనూష, మౌనిక, వరలక్ష్మి, గంగాభవాని, కుల్సుంబి, సాహితీ, పద్మ పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కందుల, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 23)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు శుక్రవారం రాత్రి మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌కు విచ్చేసిన వారితో ఇరువురు మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు స్వయంగా భోజనం పెట్టించుకుని భోజనం చేశారు. అనంతరం సందర్శకుల రిజిస్టర్లో వారిద్దరూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## వాటర్ కూలర్ బహూకరణ బహూకరించిన టిడిపి నాయకులు రావి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జనవరి 23)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం మండల టిడిపి నాయకులు రావి శ్రీనివాసులు వారి తండ్రి రావి అంబయ్య జ్ఞాపకార్థం వాటర్ కూలర్లను కొత్త నరసింహపురం పాఠశాలకు టిడిపి మండల అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి చేతుల మీదగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందజేశారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని చెప్పారు. ఆయన సూచనల మేరకు మేము ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సానా జైపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు సానా వెంకట నారాయణరెడ్డి, నాగిరెడ్డిపల్లి పార్టీ అధ్యక్షులు సుంకరి హజరత్, డీలర్ కొట్టె శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ తమ్మినేని చిన గాలిరెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 23)

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద శుక్రవారం రాత్రి రాష్ట్ర మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఆయన కట్ చేసి అందరికి అందజేశారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ భాష, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, పోలేరమ్మ దేవస్థాన చైర్మన్ ముని శ్రీనివాసులు, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గునుపూడి మాధవి, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com